

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శనివారం, 30 మార్చి2024




## పవన్ కళ్యాణ్ ప్రచారం ప్రారంభానికి చురుగ్గా సన్నాహాలు

* 30వ తేదీ పిఠాపురంలో పర్యటన ప్రారంభం
* చేబ్రోలులో మొదటి ఎన్నికల ప్రచార బహిరంగ సభ

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎన్నికల ప్రచార యాత్రకు శనివారం శ్రీకారం చుట్టనున్నారు. ఆయన పోటీ చేయనున్న నియోజకవర్గం పిఠాపురం నుంచే ఈ యాత్ర ప్రారంభం అవుతుంది. వారాహి విజయభేరి యాత్ర పేరిట నిర్వహించనున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మధ్యాహ్నం గం. 12. 30 నిమిషాలకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం చేరుకుంటారు. ఈ పర్యటన తొలి రోజు షెడ్యూల్ లో అక్కడ కొలువై ఉన్న శక్తి పీఠం పురుహూతికాదేవి ఆలయానికి వెళ్ళి అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దత్త పీఠాన్ని దర్శిస్తారు. దొంతమూరు గ్రామంలోని పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్, మాజీ శాసనసభ్యులు శ్రీ వర్మ గారి నివాసానికి వెళ్లి ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు. సాయంత్రం 4 గంటలకు చేబ్రోలు, రామాలయం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వారాహి విజయభేరీ సభలో పాల్గొంటారు. ఎన్నికల ప్రచారంలో తొలి సభ చేబ్రోలులో నిర్వహిస్తున్న తరుణంలో అక్కడ సభకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు చురుగ్గా చేస్తున్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 30 మార్చి2024




# వైసీపీ పాలనలో అవినీతిపై నాలుగేళ్లలో 8,03,612 ఫిర్యాదులు



* మంత్రులు, వారి పేషీలపై 2 లక్షలకుపైగా ఫిర్యాదులు
* అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై 4.39 లక్షల ఫిర్యాదులు
* 14400 టోల్ ఫ్రీ నంబర్ కి ప్రజలు చేసిన ఫిర్యాదులపై కనీస చర్యలు లేవు
* తన పాలనలో అవినీతి లేదని సీఎం సెల్ఫ్ సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదం
* ముఖ్యమంత్రికి రాష్ట్ర ఏసీబీ డీజీ ఎవరో కూడా తెలియదు
* వైసీపీ పాలనలో అవినీతిపరులపై చర్యలు లేవు
* మంగళగిరిలో విలేకర్ల సమావేశంలో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: 'వైసీపీ పాలనలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు. అద్భుతమైన పాలన అందించాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఇందుకోసం బటన్ నొక్కానని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చెప్పడం అవాస్తవం, సత్య దూరమ'ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. తన పాలనలో అవినీతి లేదని సీఎం సెల్ఫ్ సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ పాలనలో సామాన్యుడు ఎలా నగిలిపోయాడో... అవినీతి ఎంతలా తాండవం చేసిందో చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని అన్నారు. ఈ ముఖ్యమంత్రి 14400 అనే నంబర్ కి ఫోన్ చేసి అవినీతిపై ఫిర్యాదు చేయండి అని చెప్పారు... ఆ నంబర్ కి వచ్చిన ఫిర్యాదులు గత నాలుగేళ్లలో 8,03,612.. ఇందులో మంత్రులు, వారి పేషీలపై 2,16,803 ఫిర్యాదులు వచ్చిన మాట వాస్తవం అని వెల్లడించారు. అలాగే అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై 4,39,679 ఫిర్యాదులు వెళ్ళాయన్నారు. వైసీపీ పాలనలో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని సెల్ఫ్ సర్టిఫికెట్ ఇచ్చుకున్న ముఖ్యమంత్రి గారు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఆయన, ఆయన క్యాబినెట్ మంత్రులు, శాసనసభ్యుల అవినీతిపై పత్రికలు పుంఖాను పుంఖాలుగా కథనాలు ప్రచురించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. శుక్రవారం మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... "వైసీపీ పాలనలో అవినీతికి తావులేదు. ఇప్పటి వరకు ఇటువంటి పాలన రాష్ట్రంలో ఎవరు చేయలేదని వైసీపీ నాయకులు, ప్రభుత్వ సలహాదారులు పదే పదే చెబుతున్నారు. ప్రతిపక్ష పార్టీగా జనసేన పార్టీ కొన్ని ప్రభుత్వ శాఖల్లో జరిగిన అవినీతిని ఆధారాలతో సహా బయటపెట్టాం. విద్యాశాఖలో జరిగిన అవినీతి, పాల వెల్లువలో అవినీతి, ఆర్థిక శాఖలో దారిమళ్లిన రూ. 91 వేల కోట్లు గురించి, జగనన్న కాలనీల పేరుతో కొన్న స్థలాల్లో జరిగిన అవినీతి గురించి గణాంకాలతో సహా ప్రజల ముందు పెట్టాం. ప్రభుత్వం తన పని తీరు మార్చుకుంటుంది... ముఖ్యమంత్రి ఆలోచన విధానంలో మార్పు వస్తుంది.. అంతిమంగా ప్రజలకు మేలు జరుగుతుందని మా ప్రయత్నం మేము చేస్తే ... ప్రభుత్వం మాత్రం పని తీరు మార్చుకోకుండా మాపై దాడులు, వ్యక్తిగత విమర్శలకు మాత్రమే పరిమితమైంది.

*** లక్షల్లో ఫిర్యాదులు వస్తే ఏం చర్యలు తీసుకున్నారు..?**

ప్రభుత్వ శాఖల్లో ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచాల పేరుతో ప్రజలను ఇబ్బంది పెడితే 14400 ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయండి. తక్షణమే దానిపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హోదాలో జగన్ స్వయంగా చెప్పారు. ఈ నాలుగేళ్లలో 14400 ఫోన్ నెంబర్ కు 8,03,612 ఫిర్యాదులు వచ్చాయి. తమ ప్రభుత్వంలో రూపాయి కూడా అవినీతి జరగలేదని చెబుతున్న ఈ ముఖ్యమంత్రి ఇన్ని లక్షల ఫిర్యాదులు వెల్లువెత్తితే తీసుకున్న చర్యలు శూన్యం. అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రతి ఏడాది ప్రెస్ మీట్ పెట్టి ఈ ఏడాది ఇన్ని ఫిర్యాదులు వచ్చాయి.. ఇంతమందిని సస్పెండ్ చేశాం.. ఫలానా చర్యలు తీసుకున్నాం అని వెల్లడిస్తారు. ఈ ఐదేళ్లలో ఏసీబీ అధికారులు ప్రెస్ మీట్ పెట్టిన పాపాన పోలేదు. తాహసీల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో చిన్న చిన్న అధికారుల అవినీతిపై చర్యలు తీసుకునే ఏసీబీ అధికారులు... మంత్రులు, శాసనసభ్యులపై వచ్చిన ఫిర్యాదులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు...? ఎవరి ఒత్తిడి మేరకు చర్యలు తీసుకోలేదో ప్రజలకు వివరించాలి. అధికారుల రివ్యూ మీటింగ్ లో ఏసీబీ డీజీ ఎవరు అని ముఖ్యమంత్రి అడిగారంటే... పరిపాలనపై ఆయనకు ఎంత శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవచ్చు.

*** అవినీతికి పాల్పడమని మంత్రులే ఒత్తిడి చేస్తున్నారు**

కొన్ని ప్రభుత్వ శాఖల్లో అవినీతి తాండవం చేస్తోంది. వందల కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. టీచర్ల బదిలీల్లో వందల కోట్లు అవినీతి జరిగింది. ఒక మంత్రి గారు అయితే ఒక సీనియర్ ఐఏఎస్ అధికారికి రూ. 100 కోట్ల ఆఫర్ ఇచ్చారు. తాను చెప్పింది చేయాలని ఒత్తిడి తెచ్చారు. ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తన సొంతూరికి బదిలీ చేయాలని అడిగితే మంత్రి గారు రూ. 10 లక్షలు తీసుకున్నారు. ఇంకో ఇంజనీర్ రూ. 15 లక్షలు ఇవ్వడంతో ఆయన్ను బదిలీ చేసి... రూ.10 లక్షలు ఇచ్చిన అధికారికి మొండి చేయి చూపించారు. పోలీస్ శాఖకు బాస్ గా ఉన్న డీజీపీ గారే ఏసీబీ డీజీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇన్ని లక్షల ఫిర్యాదులు వస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు...? ఎవరి ఒత్తిడి మేరకు ఈ ఫిర్యాదులు బయటకు రాకుండా తొక్కి పెట్టారో ప్రజలకు వివరించాలి.

*** ఐ.ఐ.ఎం. నివేదికను తొక్కిపెట్టారు**

రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, అలహాబాద్ వారు ఒక నివేదిక ఇస్తే దాన్ని కూడా తొక్కి పెట్టారు. వారి సూచనలు అమలు చేయడం సాధ్యం కాదని బుట్టలో పడేశారు. నీతినిజాయతీతో పని చేస్తున్న అధికారులను ఈ ప్రభుత్వం నలిపేస్తోంది. కొంతమంది అధికారులు ప్రభుత్వ యంత్రాంగాలను దుర్వినియోగం చేయాలని చూస్తున్నారు. దీనిపై ఎలక్షన్ కమిషన్ అధికారులు దృష్టిసారించాలి. రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో అవినీతికి పాల్పడ్డ ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటామ"ని స్పష్టం చేశారు.

*** రేపటి నుంచే శ్రీ పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం**

ఈ సందర్భంగా జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పర్యటన వివరాలను శ్రీ మనోహర్ గారు ప్రకటించారు. "రేపటి నుంచి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. తొలి విడతలో దాదాపు 10 నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహిస్తారు. ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే నెల రెండో తేదీ వరకు తాను పోటీ చేస్తున్న పిఠాపురంలో ఉంటారు. బహిరంగ సభతోపాటు పార్టీ ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహిస్తారు. 3న తెనాలి, 4న నెలిమర్ల, 5న అనకాపల్లి, 6న యలమంచిలి, 7న పెందుర్తి, 8న కాకినాడ రూరల్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. 9వ తేదీన ఉగాది వేడుకలు పిఠాపురంలో నిర్వహించుకొంటారు. 10వ తేదీన రాజోలు, 11న పి.గన్నవరం, 12న రాజానగరం నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమాలను ప్రతి ఒక్క జనసైనికుడు, వీరమహిళ, జనసేన నాయకులు విజయవంతం చేయాలి" అని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి శ్రీ వేములపాటి అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి, పార్టీ నాయకులు శ్రీ గాదె వెంకటేశ్వరరావు, శ్రీ చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్, శ్రీ అక్కల రామ్మోహన్ రావు, డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్, శ్రీ వేగుళ్ల లీలాకృష్ణ, శ్రీ మండలి రాజేష్ పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 30 మార్చి2024




## వానపల్లి పాలెంలో అయితా బత్తుల ప్రచారం

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండల వానపల్లి పాలెంలో టిడిపి, జనసేన నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో అమలాపురం అసెంబ్లీ తెలుగు దేశం అభ్యర్థి అయితాబత్తుల అనందరావుతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, టిడిపి మాజీ కౌన్సిలర్లు ఆశెట్టి అదిబాబు, భాస్కర్ల రామకృష్ణ, టి ఎన్ టి యు సి నేత వలవల శివరావు, జనసేన నాయకులు సుదా చిన్నా, మహాదశ నాగేశ్వర రావు,పొనకల ప్రకాష్, చిక్కం సుధారాణి, చిక్కం సూర్య మోహన్, కొప్పుల బాబీ తదితరులు పాల్గొన్నారు.



## మండల పరిషత్ ఫంక్షనల్ కమిటీ సభ్యునిగా పోలిశెట్టి తేజ



శతఘ్ని న్యూస్: మైలవరం: మండల పరిషత్ ఫంక్షనల్ కమిటీలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇబ్రహీంపట్నం మండల పరిషత్ విద్య, వైద్య, పరిశుభ్రత, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు వృద్ధులు, వికలాంగులు, శిశు సంక్షేమ శాఖలకు పోలిశెట్టి తేజను కమిటీ సభ్యులుగా మండల పరిషత్ ప్రధాన అధికారి నియమించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ విధానంలో కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం మండలంలోని వివిధ శాఖల్లో నిధులు సమకూర్చుకొని అభివృద్ధి పనులు చేపట్టటం జరిగింది.

## పీఏసీ సభ్యులు నాగబాబుతో డా. విశ్వక్సేన్ భేటీ



శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశం మేరకు పార్టీ పీఏసీ సభ్యులు నాగబాబు ఎచ్చెర్ల నియోజకవర్గం ఇంచార్జ్ డా. విశ్వక్సేన్ తో మంగళగిరి పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి ఉంటానని నాయకుడు నిర్ణయమే మా నిర్ణయంగా పార్టీ కోసం కుటుంబం మెత్తం కష్టపడతాము విశ్వక్సేన్ తెలియజేయడం జరిగింది. నాగబాబుగారు స్పందిస్తూ రానున్న రోజుల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీల సముచిత స్థానం కల్పిస్తామని ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఎచ్చెర్ల ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థిని గెలిపించాలి అని, ఉత్తరాంధ్రలో ఒక మంచి నాయకుడిగా మీ భవిష్యత్తు నిర్మాణం ఉంటుందని నాగబాబు డా విష్వక్సేన్ కు భరోసా ఇవ్వడం జరిగింది.

## గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు: గునుకుల కిషోర్



శతఘ్ని న్యూస్: నెల్లూరు: మన కోసం ఒకరికి అక్కడ శిలువ వేశారు. మన తప్పులను ఒకరు స్వీకరించారు. ఆ ప్రభువు రుణం ఎప్పటికీ తీర్చలేనిది. ఏసుప్రభువును అప్పటి పాలకులు కొరడాలతో కొట్టారు. ఆయన తలపై ముళ్ల కిరీటాన్ని ఉంచారు. ఆయనతో బలవంతంగా శిలువను లాగించారు. అత్యంత దారుణంగా హింసించారు. చివరకు శిలువకు వేలాడదీశారు. ఇలా సామాన్య ప్రజల కోసం పోరాడి, వారికి అండగా నిలిచి, వారి కష్టాలను తన కష్టాలుగా స్వీకరించిన ఆయన అన్నీ త్యాగాలే చేశారు. వాటిని స్మరించుకుంటూ.. ఏసుప్రభువును కీర్తిస్తూ.. నెల్లూరు సిటీ కపాటి పాళెం దైవజనులు మరియు భక్తులతో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ శిలువ మోసి.. సొంత సంపాదన నుండి ఎంతో మందికి సేవ చేసిన పవన్ కళ్యాణ్ గారిని ఆదరించాలని, ప్రజా ప్రభుత్వంలో మరింత సేవ చేసే అవకాశం కల్పించాల్సిందిగా ప్రార్థిస్తూ.. జనసేన పార్టీ తరపున అందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ని జనసేనలోనికి ఆహ్వానించిన జెఎంసీ శివ



శతఘ్ని న్యూస్: తిరుపతి జిల్లా, తిరుపతిలో అనంత వీధి నందు బలిజ సేన రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ని, జెఎంసీ శివ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తిరుపతిలో పలు సమస్యలపై మరియు పలు అభివృద్ధి పనులపై మాట్లాడిన తర్వాత నేను తప్పకుండా జనసేన పార్టీలో జాయిన్ అవ్వడానికి సిద్ధంగా ఉన్నాను అని ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా తిరుపతిలో ఇంతకు మునుపు ఎవరు జనసేన పార్టీలోకి నన్ను ఆహ్వానించలేదు కనుక నేను బలిజ కమ్యూనిటీకి మరియు పేదలకు సహాయం చేస్తున్నాను అని చెప్పడం జరిగింది. శివ మాట్లాడుతూ ఇకపై అందరూ కలిసి పని చేయాలని మీ సహాయం మాకు కావాలని కోరడం జరిగింది మరియు జనసేన పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కృష్ణ ప్రసాద్ సానుకూలంగా అందించడం జరిగింది. ఇక తిరుపతిలో జనసేన విజయానికి తిరుగులేదు అని ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ చెప్పడం జరిగింది. ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ని కలవడానికి ముఖ్య కారణం శ్రీ గౌరవనీయులు శ్రీమతి లక్ష్మీ తిరుపతి ఉపాధ్యక్షురాలు, మరియు జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ మెంబర్ రమేష్ బాబు మారసాని.

## గుడ్ ఫ్రైడే వేడుకలలో పాల్గొన్న అక్కల రామ మోహన రావు



శతఘ్ని న్యూస్: మైలవరం: గుడ్ ఫ్రైడే (ఈస్టర్ పండుగ) సందర్భంగా కొండపల్లిలో యేసు ప్రభు సిలువ మోసిన అక్కల రామ మోహన రావు (గాంధి) ఇన్ ఛార్జ్ మైలవరం రాష్ట్ర అధకార ప్రతినిధి ప్రజలు అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన నాయకులు




శతఘ్ని న్యూస్: మదనపల్లె: రాజంపేట బీజేపీ టీడీపీ జనసేన కూటమి ఎంపీ పార్లమెంట్ అబ్యర్థి' మాజీ ముఖ్యమంత్రి, గౌరవ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మదనపల్లె జనసేన పార్టీ ఇంచార్జి మరియు రాయలసీమ కో కన్వీనర్ గాంగారపు రామాదాసు చౌదరి మరియు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్ మరియు తాళ్ల గిరి.

## రాజోలు నియోజకవర్గంలో గంటిహరీష్ మాధుర్ పర్యటన



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం: టిడిపి-జనసేన-బీ జే పీ కూటమి అమలాపురం, పార్లమెంట్ అభ్యర్థి (తెలుగుదేశం) గంటిహరీష్ మాధుర్ 30 శనివారం రాజోలు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార పర్యటన చేయనున్నారు. పర్యటన వివరాలు ఉదయం 8గంటలకు అంతర్వేది గుడి (శివాలయం నుండి పల్లి పాలెం), ఉదయం 8-30పల్లిపాలెం (మెరక నుండి చెరువు దేవస్థానం) 9-ఊగంటలకు దేవస్థానం, 9-30 అంతర్వేది కరప, 10గంటలకు కేశవదాసుపాలెం 10-30 శృంగవరప్పాడు, 11గంటలకు మోరి (వయా మోరి హై స్కూల్), 11-30మోరిపోడు వయా పంచాయితీ రంపాలమ్మ గుడి, కంతేటి వారిపొడు. 12గంటలకు వి వి మెరక (కంతేటి వారిపొడు, బత్తుల వారి మెరక, వివర్స్ కాలనీ, పల్లలమ్మ గుడి, వినాయకుడి గుడి, నక్కలా పఠ రోడ్ అంతర్వేది పాలెం) 12-30 అంతర్వేది పాలెం (అల్లూరి సీత రామరాజు విగ్రహం బీరవారి గ్రూప్, అడ్డలపాలెం రోడ్, గుడిమూల పంచాయతీ) 2-00గంటలకు గొంది (ఏటీగట్టు వయ గుడిమూల సినిమాహాల్ సెంటర్) 2-30రామేశ్వరం రింగ్ రోడ్, 3-00సఖినేటిపల్లి ( మార్కెట్ వయా లూథర్ హై స్కూల్ వయా శాంతిరేవు పుంత), 3-30 సఖినేటిపల్లి లంక రేవు ..(తిరుగు ప్రయాణం) 4-00సఖినేటిపల్లి (గీత మందిరం వయ బాడిరేవు వయ కొత్త లంక..) 4-30అప్పనరాముని లంక, 5-30.టెకిశెట్టి పాలెంలో ప్రచారం చేపట్టడం జరుగుతుంది. పర్యటనలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొననున్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
శనివారం, 30 మార్చి2024




# యువత ఉద్యోగ అవకాశాలను గాలికొదిలిన వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పాలి




శతఘ్ని న్యూస్: నెల్లూరు సిటీ సుబేదారు పేట నందు గల జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కార్యాలయంలో 20 మంది యువత జనసేన పార్టీలోకి చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం సచివాలయం ఉద్యోగులకు కానీ ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు గాని ఏ మాత్రం ఆటంకం కలిగించబోరు. వ్యవస్థకు ఉన్న జవాబుదారీతనాన్ని పెంచేందుకే ప్రజా ప్రభుత్వాన్ని మనం ఎన్నుకోవాలి. సొంత ఆర్థిక ప్రయోజనాలకో మరే ఇతర ప్రలోభాలకు లొంగి పార్టీ మారిన ఒకరిద్దరి వల్ల జనసేన పార్టీకి గాని పవన్ కళ్యాణ్ గారికి కానీ నష్టం కలగదు...
యువతను సరైన మార్గంలో నడిపించగి రాష్ట్ర అభివృద్ధిని సాధించగల నాయకుడు పవన్ కళ్యాణ్ గారు గారే అని తెలుసుకున్న యువత ఎప్పటికీ జనసేన పార్టీతోనే ఉంది...
సొంత ప్రయోజనాల కోసం కాక రాష్ట్ర అభివృద్ధి కోసం అడుగులు వేస్తున్న పవన్ కళ్యాణ్ గారి దిశా నిర్దేశాన్ని అనుసరించి ప్రజా ప్రభుత్వానికి గెలిపించేందుకు ఆయా నియోజకవర్గాల్లో ఉమ్మడి అభ్యర్థులకు గెలుపుకు తామంతా కృషి చేస్తాం. గత నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగం లేక అల్లాడుతున్న యువతకు ప్రజా ప్రభుత్వంలో సరైన అవకాశాలు కల్పించబోతున్నారు. జనసేన పార్టీలో ఎంతమంది చేరినా కూడా వారికి సరైన గుర్తింపు లభించేటట్లుగా ప్రజల పక్షాన పోరాడే ఒక శక్తిగా యువకులను జనసేన పార్టీ పెద్దలు తీర్చిదిద్దుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేరిన ప్రసాద్, మహేష్, లక్ష్మయ్య, నారాయణ తదితర యువతను జనసేన పార్టీలోకి మోటివేట్ చేస్తున్న యువ నాయకులు ప్రసన్న, హేమచంద్ర యాదవ్, షాజహాన్, మౌనిష్, ప్రశాంత్ గౌడ్ ను వారు అభినందించారు.

## తిరుపతి నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా: వరప్రసాద్

శతఘ్ని న్యూస్: తిరుపతి: బిజెపి తిరుపతి అసెంబ్లీ పరిచయ వేదికకు తిరుపతి లోక్ సభ బీజేపీ అభ్యర్థి వరప్రసాద్, తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు జనసేన జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భారీగా హాజరైన బిజెపి నాయకులు, కార్యకర్తలు. కార్యకర్తలకు ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు వరప్రసాద్, ఆరణి శ్రీనివాసులును బీజేపీ నేతలు పరిచయం చేసారు. ఈ సందర్భంగా వరప్రసాద్, తిరుపతి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు, అవినీతి మరక అంటని పార్టీ బిజెపి ప్రధాని మోదిని ఏ సమయంలోనైనా కలిసే వీలు ఉంది బిజెపి సర్వే చేశాకే నాకు తిరుపతి ఎంపి సీటు కేటాయించింది. జగన్ అరాచక విధానాలు నచ్చకే పార్టీని వీడా జగన్ ఎస్సీలను వాడుకుని వదిలేశాడు, ఎస్సీలకు ఒకసారి టికెట్ ఇస్తే మరోసారి అవకాశం ఇవ్వలేదు 27మంది దళిత ఎమ్మెల్యేలను జగన్ మార్చాడు. పార్టీలో, ప్రభుత్వంలో పదవులన్నీ రెడ్లకే ఇచ్చాడు సామాజిక న్యాయం పేరుతో బీసీలను వాడుకుని వదిలేసాడు, కేవలం దళితుడైనందునే నన్ను ఎంపీ నుంచి ఎమ్మెల్యేకి ఎమ్మెల్యే నుంచి ఇంటికి పంపాడు. జగన్ కు దళితులు ఓట్లు కావాలి వారికి పదవులు మాత్రం ఇవ్వడు. పవన్ కళ్యాణ్ గారు వయస్సులో చిన్నవాడైన చేతులు ఎత్తి నమస్కరిస్తున్నాను. బిజెపి తిరుపతి ఎంపి టికెట్ రావడంలో పవన్ కళ్యాణ్ పాత్ర ఉంది. పవన్ కళ్యాణ్ యువశక్తి, చంద్రబాబు అనుభవం, మోది అభివృద్ధి మంత్రం బీజేపీ, టిడిపి, జనసేన అభ్యర్థులను గెలిపిస్తుంది. నన్ను గెలిపిస్తే ఐ ఎ ఎస్ అధికారిగా ఉన్న అనుభవంతో తిరుపతి నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా అని తెలియచేసారు.
వైసీపీని ప్రజలు చిత్తు చిత్తుగా ఒడిస్తారు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జనసేన,తెలుగుదేశం, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి శ్రీ ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ రాయాలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో 72 సీట్లు ఉంటే బలిజలకు ఒక్క సీటు ఇవ్వనటువంటి వ్యక్తి జగన్ రెడ్డి రిజర్వ్ సీట్లు మినహా అన్ని సీట్లు రెడ్లకు మాత్రమే కేటాయించారు. తిరుపతి ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది కచ్చితంగా జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి జెండా తిరుపతి పార్లమెంట్, అసెంబ్లీ లో ఎగరడం ఖాయం అని తెలియచేసారు. పవన్ కళ్యాణ్ యువశక్తి, చంద్రబాబు నాయుడు అనుభవం, మోది అభివృద్ధి మంత్రంతో తిరుపతిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాము రాష్ట్రంలో అభివృద్ధి ఎదైనా జరిగింది అంటే అది కేంద్ర ప్రభుత్వ నిధులతో మాత్రమే జరిగింది. జగన్ ప్రభుత్వం రాష్ట్ర నిధులతో ఒక్క రోడ్డులో గుంతను కూడా మరమ్మత్తు చేయలేదు. ప్రజలు జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారు జగన్ పార్టీని ప్రజలు ఇంటికి ఇంటికి పంపేందుకు నిర్ణయం తీసేసుకున్నారు. తిరుపతి ఎంపిగా వరప్రసాద్ గారిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, రిటైడ్ ఐఏఎస్ రత్నప్రభ, సామంచి శ్రీనివాసులు బీజేపీ ముఖ్యనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కల్యాణ్ ప్రజా పోరాట యోధుడు



శతఘ్నిన్యూస్:గుంటూరు:జనసేన పార్టీ అధినేత ప్రజా పోరాట యోధుడని పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి అన్నారు. పార్వతీ పురంలోని జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళహరి ఇంట్లో జనసైనికులతో ఆమె మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనపై జనసైనికుల పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. టీడీపీ జనసేన బీజేపీ ల ఉమ్మడి పొత్తు అధికారం కోసం కాదన్నారు. ఐదేళ్లుగా వైసీపీ చేతిలో చిక్కి శల్యమవుతున్న రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీలు ఒక్కతాటిపైకి వచ్చారన్నారు. జగన్ రెడ్డి అరాచకపాలనతో రాష్ట్రంలో బాధలు పడని కుటుంభం లేదన్నారు. చెడు జరగని గడప లేదంటూ ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజలందరూ ఒక్కటై ఈ రాష్ట్రం నుంచి వైసీపీని తరిమికొట్టినప్పుడే భావితరాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆళ్ళ హరి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం పై ప్రజల్లో పెల్లుబికుతున్న అసంతృప్తి జ్వాలలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. సంక్షేమం ముసుగులో రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన వైసీపీకి ఘోరీ కట్టేందుకు ప్రజలు సంసిద్ధులై ఉన్నారని ఆళ్ళ హరి అన్నారు. అనంతరం గల్లా మాధవిని రెల్లి యువత నాయకులు సోమి ఉదయ్ కుమార్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ బీసీ నాయకులు గద్దం రోశయ్యలు దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. షేక్ నాజర్, నండూరి స్వామి, స్టూడియో బాలాజీ, గొట్టిపాటి రమేష్, గల్లా జానకి రామ్, ఏసుబాబు, టీడీపీ యస్సి సెల్ నాయకుడు బాషా, పగిడిపోగు రమేష్, శెట్టి శ్రీను, తాడికొండ శ్రీను, సలాం, బబ్లూ, బాలు తదితరులు పాల్గొన్నారు.

## పురంధేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసిన కొట్టె మల్లికార్జున



శతఘ్ని న్యూస్: డోన్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ఎన్నికల వేడి మొదలైంది అనే విషయం అందరికి తెలిసిందే. ఎన్నికల వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో బిజెపి ఒంటరిగా పోటీ చేస్తుంది అని మీడియా వేదికగా హల్ చల్ చేసినప్పటికీ, ఎట్టకేలకు వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి త్రిముఖ కూటమి బిజెపి, జనసేన మరియు టిడిపితో పొత్తుకు సిద్ధము అయి అధికార నియంతృత్వ పాలనను గద్దె దించడానికి సన్నద్ధం అవుతూ 6 ఎంపీ సీట్లు, 10 ఎమ్మెల్యే సీట్లలో పోటీ చేస్తూ కూటమి భాగస్వాములను గెలిపించే బాధ్యతను పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రేణులు తీసుకోవాలని ఏపీ ఎన్నికల ఇంఛార్జి, జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, ఏపీ బిజెపి పెద్దలు దిశా నిర్దేశనం చేశారు. బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ బిజెపి రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏపీ బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి అమ్మను మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియచేసి శాలువాతో సత్కరించడం జరిగింది అని పేర్కొన్నారు. భవిష్యత్ లో డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో సముచిత స్థానం కల్పిస్తాం, బిజెపి పార్టీ బలోపేతం కోసం, 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పురంధేశ్వరి అమ్మ తెలిపారు. సివిల్స్ సర్వీసెస్ ప్రిపరేషన్ తర్వాత, గత 4 సంవత్సరాలుగా పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన నాకు తగిన గుర్తింపు బిజెపి పార్టీలో కల్పిస్తాం అని పురంధేశ్వరి అమ్మ ఆశీస్సులు ఇవ్వడం జరిగింది. సోషల్ మీడియా వేదికగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ ప్రభుత్వ పరిపాలన విధానాలను మరియు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పరిపాలనపై చేసిన మీడియా డిబేట్స్ ను చూసి, భవిష్యత్ లో స్పోక్ పర్సన్ గా అవకాశం కల్పిస్తాం, తగిన గుర్తింపు ఇస్తామని పురంధేశ్వరి అమ్మ పేర్కొన్నారని మల్లికార్జున మీడియాతో తెలిపారు. భవిష్యత్ లో డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతం కోసం కృషి చేయడమే కాకుండా, బిజెపి జెండా డోన్ గడ్డ పై ఎగరేసేలా సీనియర్ నాయకులు, యువకులను కార్యకర్తల్ని కలుపుకొని ముందుకు వెళ్తాను మా లాంటి ఉన్నత విద్యా వంతులకు, యువనాయకులకు అవకాశం ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించినఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరికి బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున కృతజ్ఞతలు తెలిపారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 30 మార్చి2024






## బి.వి.ఆర్ అభయం – బి.ఆర్.కె విజయం

**భవిష్యత్తుకు, భద్రతకు, భరోసాకు వారధి – బొడ్డు పిలుపు- బత్తుల గెలుపు**

**రెండు శక్తులు ఒక్కటిగా కలిసిన జెండా – రాజానగరం సమగ్రాభివృద్దే అజెండా!**

**ఇద్దరూ ఇద్దరే**

**భవిష్యత్తుకు.. భద్రతకు.. భరోసాకు వారధి.. ఈ "బొడ్డు పిలుపు"- "బత్తుల గెలుపు" నినాదం!**

**ప్రగతి దారిలో గత తప్పి, అరాచకం, అవినీతి తో పెట్రేగిపోతున్న రాష్ట్రాన్ని, రాజానగరం నియోజకవర్గాన్ని మళ్లీ సిరులు బాట పట్టించి, అభివృద్ధి, సంక్షేమం వైపు మళ్ళించేందుకు ఒక్కటైన "బొడ్డు & బత్తుల" నాయకత్వం..!**

**పొత్తు ధర్మాన్ని 100% పాటిస్తూ.. తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కూటమి లక్ష్యాన్ని నెరవేర్చేలా... రాష్ట్రంలో రాజానగరం నియోజకవర్గాన్ని చక్కటి సమన్వయంతో, ప్రణాళిక బద్దంగా.. ఆదర్శ నియోజవర్గంగా తీసుకెళ్లడంలో స్నేహపూర్వకం గా విజయవంతం అవుతున్న బొడ్డు & బత్తుల నాయకత్వం..**

**క్షణం తీరిక లేకుండా సుడిగాలి పర్యటన చేస్తూ.. రాజానగరం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులతో బొడ్డు ఆధ్వర్యంలో "బత్తుల" ఆత్మీయ కలయిక**

**శతఘ్ని న్యూస్:** కోరుకొండ మండలం, గరగలంపాలెం గ్రామంలో తెలుగుదేశం రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ & రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం–బిజెపి–పార్టీల నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి పొత్తు దర్మం పాటిస్తూ.. తెలుగుదేశం –బిజెపి –జనసేన గ్రామ నాయకుల మధ్య సమన్వయం గురించి, జరిగే ఎన్నికల గురించి పలు సూచనలు & సలహాలు తీసుకున్న రాజానగరం నియోజకవర్గం జనసేన–బిజెపి–టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ. కోరుకొండ మండలం, బొల్లెద్దుపాలెం గ్రామంలో.. తెలుగుదేశం రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ & రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో.. గ్రామ తెలుగుదేశం–బిజెపి–పార్టీల నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి, పొత్తుధర్మం పాటిస్తూ తెలుగుదేశం –బిజెపి –జనసేన గ్రామ నాయకుల మధ్య సమన్వయం కుదిరించి, జరిగే ఎన్నికల గురించి పలు సూచనలు & సలహాలు తీసుకున్న రాజానగరం నియోజకవర్గం జనసేన–బిజెపి–టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి "బత్తుల బలరామకృష్ణ". అనంతరం కోరుకొండ మండలం, కోటికేశవరం గ్రామంలో తెలుగుదేశం రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ &రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం–బిజెపి–పార్టీల నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి, పొత్తుధర్మం పాటిస్తూ.. తెలుగుదేశం –బిజెపి –జనసేన గ్రామ నాయకుల మధ్య సమన్వయం కుదిరించి, జరిగే ఎన్నికల గురించి పలు సూచనలు & సలహాలు తీసుకున్న రాజానగరం నియోజకవర్గం జనసేన–బిజెపి–టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి "బత్తుల బలరామకృష్ణ". అనంతరం కోరుకొండ మండలం, రాఘవపురం గ్రామంలో.. తెలుగుదేశం రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ & రాష్ట్ర కార్యదర్శి "బొడ్డు వెంకటరమణ చౌదరి" గారి ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం–బిజెపి–పార్టీల నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి, పొత్తుధర్మం పాటిస్తూ, తెలుగుదేశం –బిజెపి –జనసేన గ్రామ నాయకుల మధ్య సమన్వయం కుదిరించి, జరిగే ఎన్నికల గురించి పలు సూచనలు & సలహాలు తీసుకున్న రాజానగరం నియోజకవర్గం జనసేన–బిజెపి–టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి "బత్తుల బలరామకృష్ణ". అనంతరం కోరుకొండ మండలం,కోటి గ్రామంలో తెలుగుదేశం రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ & రాష్ట్ర కార్యదర్శి శ్రీ "బొడ్డు వెంకటరమణ చౌదరి" ఆధ్వర్యంలో, గ్రామ తెలుగుదేశం–బిజెపి–పార్టీల నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి, పొత్తుధర్మం పాటిస్తూ, తెలుగుదేశం –బిజెపి –జనసేన గ్రామ నాయకుల మధ్య సమన్వయం కుదిరించి, జరిగే ఎన్నికల గురించి పలు సూచనలు & సలహాలు తీసుకున్న రాజానగరం నియోజకవర్గం జనసేన–బిజెపి–టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి "బత్తుల బలరామకృష్ణ". కోరుకొండ మండలం, శ్రీరంగపట్నం గ్రామంలో తెలుగుదేశం రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ & రాష్ట్ర కార్యదర్శి "బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం–బిజెపి–పార్టీల నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి, పొత్తుధర్మం పాటిస్తూ.. తెలుగుదేశం –బిజెపి –జనసేన గ్రామ నాయకుల మధ్య సమన్వయం కుదిరించి, జరిగే ఎన్నికల గురించి పలు సూచనలు & సలహాలు తీసుకున్న రాజానగరం నియోజకవర్గం జనసేన–బిజెపి–టిడిపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి "బత్తుల బలరామకృష్ణ". రాజానగరం నియోజకవర్గంలో జనసేన–బిజెపి–టిడిపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి "బత్తుల" గెలుపుని అడ్డుకోవడం ఎవరి తరం కాదు, అందరి నోటా ఒకటే మాట.."బొడ్డు పిలుపు –బత్తుల గెలుపు" అనే నినాదం మారు మ్రోగుతుంది. ఈ కార్యక్రమంలో వారి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పర్రు గ్రామంలో జనసేనలో భారీ చేరికలు

శతఘ్ని న్యూస్: నరసాపురం: పవన్ కళ్యాణ్ ఆశయాలకు, బొమ్మిడి నాయకర్ నాయకత్వానికి ఆకర్షితులై నరసాపురం నియోజకవర్గం కొప్పర్రు గ్రామానికి చెందిన ఎస్సీ సామాజికవర్గ సోదరులు చిట్టూరి పెద్దిరాజు, కొయ్యా నాగేశ్వరరావు, పాలపర్తి అర్జున్, చిట్టూరి రామారావు, మేడిది తాతారావు, నల్లి వెంకన్న, దారం చిట్టిబాబు, చిట్టూరి రాజు, పాలపర్తి ఎలియాజరు, చిట్టూరి భాస్కరరావు, కట్టా శ్రీకాంత్, వర్ధనపు జయరాజు, చెరుగొండు రాజేష్, దారం విజయ్, ఏగి చిన్నబాబు, ఉన్నమట్ల సోలోమాన్ రాజు, బుగ్గే జయరాజు, సవరపు వెంకటేష్, సవరపు నర్సులు, ఆడపు ఆనంద్ బాబు, దిగమర్తి రమేష్, దీగమరర్తి దాసు, సవరపు రమేష్, సవరపు వినీత్, సవరపు బాలు, ముమ్మాడివరపు లోకేష్, సవరపు ప్రవీణ్, మేడిది అభిషేక్, దారం కిషోర్, బండి మోహన్ మరియు సోదరీమణులు అడపపు మరియమ్మ, సవరపు నరసమ్మ, దిగమర్తి దివ్య, పెనుమాక రోజమ్మ, బత్తిరెడ్డి మరియమ్మ, పి సుజాత, తెన్నేటి సౌందర్య, ఎస్ లక్ష్మి, కొమర శైలు, ఎస్ లావణ్య, ఎస్ వరలక్ష్మి దాదాపుగా 100 మంది వర్ధనపు ప్రసాద్ గారి ఆధ్వర్యంలో అలాగే నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బందెల రవీంద్ర, ఆకన చంద్రశేఖర్, ధర్మారావు, జి జి, గంటా కృష్ణ, తోట నాని, బెల్లంకొండ నాయుడు, పత్తి లక్ష్మి సంపూర్ణ, పోలిశెట్టి సుబ్బలక్ష్మి, పోలిశెట్టి గనేశ్వరరావు, పిప్పళ్ళ సత్య, కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు, కుసుమ కిరణ్, కప్పల నిఖిల్, నల్లి నాగరాజు, నల్లి రాజు, యడ్లపల్లి మహేష్, వర్ధనపు పండు, నాగరాజు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## నరసాపురం పట్టణంలో
## మన కోసం మన నాయకర్




శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణం, 27వ వార్డులో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, గుబ్బల మార్రాజు, గంటా కృష్ణ, దేవిరెడ్డి ధర్మారావు, గణేశ్న శ్రీరామ్, బొమ్మిడి కృష్ణమూర్తి, తోట నాని, బెల్లంకొండ నాయుడు, పోలిశెట్టి సాంబ, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, పిప్పళ్ళ సుప్రజ, కొల్లు జయరాజు, కూనపరెడ్డి రామకృష్ణ, భారతి సురేష్, కుసుమ కిరణ్, మాసిరెడ్డి నాగరాజు, మండా గోపి, ఆకన దుర్గాప్రసాద్, పసుపులేటి అభి, గ్రంధి నాని, యాతం మహేష్, అడబాల నాని, గన్నాబత్తుల సాయి, మాసినేడి నాగేంద్ర మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 30 మార్చి2024







పవన్ కళ్యాణ్ గారు స్థాపించినటువంటి జనసేన పార్టీలో 2014 నుంచి దర్శి నియోజకవర్గం నుంచి ఎంతో యాక్టీవ్ గా ఉంటూ యువకులను జనసేన వైపు మళ్ళించడంలో ఎంతో కృషి చేయడంలో ఇర్షాద్ ప్రముఖ పాత్ర పోషించారు. ప్రముఖ న్యాయవాది వరికూటి నాగరాజు గారు జనసేన పార్టీలో దర్శి నియోజకవర్గం నుంచి కొనసాగుతున్న విషయం తెలుసుకొని వారికి నియోజకవర్గస్థాయిలో మంచి పేరు తీసుకురావడంలో ఇర్షాద్ గారి కృషి ఎంతో ప్రశంసనీయం. అంతే కాకుండా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారితో పలుమార్లు కలిసిన ఇర్షాద్ పార్టీ అభివృద్ధికి తాను చేస్తున్న కార్యక్రమాల గురించి కూడా చెప్పడం జరిగినది. ఇర్షాద్ గారు వరికూటి నాగరాజు గారికి దర్శి నియోజకవర్గంలో కుడి భుజంగా ఉంటూ వారికి ప్రతీ కార్యక్రమంలో ముందుండి నడిపించడంలో ప్రధాన పాత్ర పోషించి దర్శి నియోజకవర్గం లో చిన్న వయసులోనే మంచి పేరును పొందారు. కాగా ఈరోజు ఇర్షాద్ గారు అనారోగ్యం కారణంగా దర్శి లోని హాస్పిటలో మృతి చెందడం జరిగినది. వారి మరణ వార్త విన్న వరికూటి నాగరాజు గారు వెనువెంటనే ఇర్షాద్ గారి ఇంటికి చేరుకొని వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఇర్షాద్ గారి మృతదేహం వద్ద చాలా బాధపడటం జరిగినది.